ప్రతి పేదవాడికి సంక్షేమ ఫలాలు


ఓల్డుబోయినపల్లిలో స్థానికులతో మాట్లాడుతున్న బండి రమేష్, నాయకులు

ఓల్డుబోయినపల్లి, జనవరి 23(ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ప్రతీ పేదవాడికి సంక్షేమ పథకాలు అందేలా పార్టీ కార్యకర్తలు పని చేయాలని కాంగ్రెస్ కూకట్‌పల్లి ఇంచార్జి బండి రమేష్ అన్నారు. ఓల్డుబోయిన పల్లి డివిజన్‌లో అధికారులు నిర్వహిస్తున్న రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల సర్వే తీరును డివిజన్ నాయకులు దండుగుల యాదగిరితో కలిసి పర్యవేక్షించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో ఏ ఒక్క పేదవాడికి రేషన్ కార్డు ఇవ్వలేదని విమర్శించారు. రేవంత్ ప్రభుత్వంప్రతీ పేద వాడి సంక్షేమం కోసం ఆలోచిస్తూ ముందుకు సాగుతోందని అన్నారు. ఈ కార్యక్రమంలో దండుగుల యాదగిరి, గొట్టిముక్కల వెంకటేశ్వర్‌రావు, మల్లికార్జున్ యాదవ్, అంజత్, మస్తఫా, షాహెన్‌షా, అస్లాం, రఫీ, శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

క్షయ బాధితులకు పౌష్టికాహార కిట్ల పంపిణీ


క్షయ బాధితులకు పౌష్టికాహార కిట్లు అందజేస్తున్న రఘునాథస్వామి

కేపీహెచ్‌బీకాలనీ, జనవరి 23(ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి గవర్నమెంట్ అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్‌లో గురువారం నిక్షయ్ మిత్ర కార్యక్రమంలో భాగంగా 40 మంది క్షయ వ్యాధి బాధితులకు డీఎంహెచ్‌వో డా.రఘునాథ స్వామి పౌష్టికాహార కిట్లు అందజేశారు. ఈసందర్భంగా రోగులకు చికిత్స, పౌష్టకాహారం ప్రాముఖ్యతను వివరించారు. క్షయ వ్యాధిని నివారించడానికి ముందస్తు రోగ నిర్ధారణ, చికిత్స అవసరమన్నారు. మెడ్‌వైజ్ హాస్పిటల్ డా.జాలూరి శ్రీనివాస్ న్యూట్రిషన్ కిట్ ఏర్పాటు చేయడానికి ముందుకు వచ్చినందుకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా డిప్యూటీ డా.శోభా రాణి, జిల్లా టీబీ ప్రోగ్రాం ఆఫీసర్ డా. శ్రీదేవి, కూకట్‌పల్లి యూపీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ మమత తదితరులు పాల్గొన్నారు.

బాలానగర్‌లో ఎక్సైజ్ వాహనాల వేలం


ద్విచక్ర వాహనాల వేలం కార్యక్రమంలో ఎక్సైజ్ అధికారులు, పోలీసులు

బాలానగర్, జనవరి 23(ఆంధ్రజ్యోతి): గంజాయి, మత్తు పదార్థాల రవాణా లాంటి పలు ఎక్సైజ్ కేసుల్లో పట్టుబడిన 38 ద్విచక్ర వాహనాలను బాలానగర్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్‌లో గురువారం వేలం నిర్వహించారు. బాలానగర్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ ఆవరణలో డిస్ట్రిక్ ప్రొహిబిషన్ ఎక్సైజ్ ఆఫీసర్ ఫయాజొద్దీన్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ మాధవయ్య పర్యవేక్షణలో ఈ వాహనాలను వేలం వేశారు. మొత్తం 40 ద్విచక్ర వాహనాలను వేలం వేసినప్పటికీ అందులో 38 వాహనాలు మాత్రమే వేలంలో అమ్ముడు పోయినట్లు అధికారులు తెలిపారు. వేలంలో పాల్గొన్న అభ్యర్థులు అధికారులు చెప్పిన విధంగా జీఎస్టీ చెల్లించి వాహనాలను దక్కించుకున్నారు. 40వాహనాల కోసం రూ.5,92,900 ధరావత్‌ను నిర్ణయించగా రెండు వాహనాలు మిగిలిపోగా రూ.4,32,400 (37.1 శాతం అధికంగా) వచ్చిందని, వీటికి సంబంధించిన జీఎస్టీ రూ.1,06,692 కలుపుకొని వాహనాల అమ్మకంతో మొత్తం రూ.6,99, 592 వచ్చినట్లు బాలానగర్ ఎక్సైజ్ సీఐ. డి.వేణుకుమార్ స్పష్టం చేశరు. కార్యక్రమంలో బాలానగర్ ఎక్సైజ్ పోలీసులు, సిబ్బంది పాల్గొన్నారు.

రహదారి భద్రతపై అవగాహన


రహదారి భద్రతా మాసోత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో పాల్గొన్న ఎమ్మెల్యే కృష్ణారావు

అల్లాపూర్, జనవరి 23(ఆంధ్రజ్యోతి): ఆర్టీఏ కూకట్‌పల్లి యూనిట్ కార్యాలయం అధికారులు, ట్రాఫిక్ పోలీసులు కలిసి రహదారి భద్రతపై పాఠశాల విద్యార్థులకు గురువారం అవగాహన కల్పించారు. కేపీహెచ్‌బీ నాల్గవ ఫేజ్‌లోని గ్లోబల్ ఎడ్జ్ స్కూల్ విద్యార్థులకు ఎంవీఐ శ్రీనిబాబు రోడ్ సేఫ్టీ, మొబైల్ డ్రైవింగ్, హెల్మెట్ లెస్, డ్రంకెన్ డ్రైవ్ వంటి చర్యలతో తమకే కాకుండా ఇతరులకు కూడా ప్రమాదకరమన్న అంశాన్ని వివరించారు. మాసోత్సవాల సందర్భంగా ఆర్టీఏ కార్యాలయ ప్రాంగణంలో నిర్వహించిన రక్తదాన శిబిరానికి కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ట్రాఫిక్ రూల్స్ పాటించి ప్రమాద రహిత సమాజాన్ని నిర్మించేందుకు అందరూ కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ మందడి శ్రీనివాస రావు, ట్రాఫిక్ ఎస్ఐ మాధవరెడ్డి పాల్గొన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

అల్లాపూర్, జనవరి 23(ఆంధ్రజ్యోతి): అల్లాపూర్ డివిజన్‌లోని శుక్రవారం పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఆ శాఖ ఏఈ రాకేష్‌గౌడ్ తెలిపారు. చెట్ల కొమ్మల తొలగింపు, సాంకేతిక నిర్వహణ పనుల కారణంగా 11 కేవీ హ్యుండాయ్-2 ఫీడర్ ఎమనేటింగ్ ఫ్రం 33 బై 11 కేవీ ఎన్ఐఏ ఎస్ఎస్ పరిధిలోని మెరిడియన్ స్కూల్ సమీపంలో, ఎస్-కన్వెన్షన్ లేన్, బుట్ట కనెవన్షన్ సమీప ప్రాంతాల్లో ఉదయం 11 గంటల నుంచి 2 గంటల వరకు విద్యుత్ ఉండదన్నారు.


మూసాపేటలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న తూము శ్రవణ్‌కుమార్, నాయకులు


మూసాపేటలో నేతాజీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ కూకట్‌పల్లి ఇన్‌చార్జి బండి రమేశ్, నాయకులు


121 డివిజన్ దీనబంధుకాలనీ కూడలిలో సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి నివాళులర్పించిన బీజేపీ రాష్ట్ర నాయకుడు, రవికుమార్‌యాదవ్

సుభాష్ చంద్రబోస్‌కు ఘన నివాళి

కూకట్‌పల్లి/ఫతేనగర్, జనవరి 23(ఆంధ్రజ్యోతి): స్వాతంత్ర్యం అడిగి తీసుకునేదికాదు పోరాడి సాధించుకునే హక్కు. అని చెప్పిన మహానుబావుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ అని కాంగ్రెస్ పార్టీ కూకట్‌పల్లి ఇన్‌చార్జి బండి రమేశ్ అన్నారు. మూసాపేటలోని నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. కూకట్‌పల్లి దీనబంధుకాలనీ కూడలిలో బీజేపీ రాష్ట్ర నాయకులు రవికుమార్‌యాదవ్ నేతాజీ సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ 121 డివిజన్ అధ్యక్షుడు బాలుయాదవ్, భూపాల్‌రెడ్డి, రాజిరెడ్డి, శ్రీనివాస్, పర్వతాలు, మహిళానాయకులు కవిత, లలితారెడ్డి, రేణుక తదితరులు పాల్గొన్నారు.

● మూసాపేటలో సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి కార్పొరేటర్ కొడిచెర్ల మహేందర్ నివాళులర్పించారు. కార్యక్రమంలో జిల్లా మాజీ అధ్యక్షుడు హరీష్‌రెడ్డి, నాయకులు ఎర్రస్వామి, మల్లేశ్‌గౌడ్, మనోహర్, శైలేశ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.


మూసాపేటలో సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న కార్పొరేటర్ మహేందర్, బీజేపీ నాయకులు


జనతానగర్‌లో సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న బీజేపీ కూకట్‌పల్లి ఇన్‌చార్జి కాంతారావు, సీనియర్ నాయకులు


చేపల మార్కెట్ వద్ద సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న హిందూ వాహిని కూకట్‌పల్లి కన్వీనర్ శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు

ముదిరాజ్ సంఘం కమిటీ ప్రమాణ స్వీకారం


ముదిరాజ్ సంఘం కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకారలో నాయకులు

బాలానగర్, జనవరి 23(ఆంధ్రజ్యోతి): బాలానగర్ ముదిరాజ్ సంఘం సభ్యుల ప్రమాణ స్వీకార మహోత్సవం బుధవారం రాత్రి బాలానగర్ రాజూ కాలనీలో నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మహాసభల అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్, కాసాని వీరేశ్ ఆదేశాల మేరకు గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు సురేందర్ ముదిరాజ్ పర్యవేక్షణలో నూతన కమిటీ సభ్యులకు నియామక పత్రాలు అందజేసి సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. బాలానగర్ డివిజన్ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు నరేందర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కూకట్‌పల్లి ఇన్‌చార్జి బండి రమేష్, ముదిరాజ్ సంఘం రాష్ట అధ్యక్షురాలు మేకల శారద, కార్పొరేటర్ ఆవుల రవీందర్‌రెడ్డి, కూకట్‌పల్లి నియోజకవర్గ ముదిరాజ్ సంఘం ఇన్‌చార్జి అంబటి శ్రీనివాస్ ముదిరాజ్, మహిళా నాయకురాలు మాలతి, కాంగ్రెస్ ఏ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి, టీడీపీ నాయకులు చిలుకూరి హరిచంద్, బీఆర్ఎస్ నాయకులు పంజా రాంచందర్, మున్సిపల్ మాజీ ఛైర్మన్ లక్ష్మయ్య, మహంకాళి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయం కమిటీ సభ్యుల..


ఆలయ కమిటీ ప్రమాణ స్వీకారంలో మాజీ కార్పొరేటర్లు బాబురావు, శ్రావణ్ కుమార్ తదితరులు

కేపీహెచ్‌బీకాలనీ, జనవరి 23(ఆంధ్రజ్యోతి): మూసాపేట్ లక్ష్మీనరసింహస్వామి ఆలయ కమిటీ చైర్మన్‌గా తూము శ్రీహరి పటేల్, ఇతర కమిటీ సభ్యులు గురువారం ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి మాజీ కార్పొరేటర్లు పగుడాల బాబురావు, తూము శ్రావణ్‌కుమార్ హాజరై కమిటీకి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ బాలాజీనగర్ డివిజన్ అధ్యక్షులు ప్రభాకర్ గౌడ్, సప్పిడి శ్రీనివాస్, భాస్కర్‌రావు, సుశీల్ కుమార్ పాల్గొన్నారు.

'రాణి కుముదిని దేవి సేవలు మరువలేనివి'

కేపీహెచ్‌బీకాలనీ, జనవరి 23(ఆంధ్రజ్యోతి): మహిళా సాధికారత కోసం పాటుపడిన గొప్ప వ్యక్తి రాణి కుముదిని దేవి అని రాందేవ్‌రావు హాస్పిటల్ డైరెక్టర్ విక్రమ్ దేవ్‌రావు అన్నారు. ఈ మేరకు ఆమె జయంతిని పురస్కరించుకొని కూకట్‌పల్లిలోని రాందేవ్ రావు హాస్పిటల్ ప్రాంగణంలో గురువారం గ్యాస్ట్రో ఎంటరాలజీ విభాగాన్ని ప్రారంభించారు. 100ఏళ్ల క్రితమే ఆమె మహిళా అభ్యున్నతికి శ్రీకారం చుట్టిందన్నారు. కార్యక్రమంలో డా.పబ్బిశెట్టి వెంకటేష్, డా.కమలాకర్, మీరావు, జ్యోతిరావు, ప్రశాంత్‌రెడ్డి, అపర్ణరావు, హాస్పిటల్ సీఈవో డా.యోబు తదితరులు పాల్గొన్నారు.

లోన్ యాప్‌ల పట్ల అప్రమత్తంగా ఉండాలి


సీఐ నర్సింహరాజు

బాలానగర్, జనవరి 23(ఆంధ్రజ్యోతి): లోన్ యాప్‌ల పట్ల యువత అప్రమత్తంగా ఉండాలని బాలానగర్ సీఐ టి.నర్సింహరాజు సూచించారు. లోన్ యాప్‌లో రుణాలు తీసుకొని వారి నుంచి వచ్చే వత్తిడితో డబ్బులు తిరిగి చెల్లిం చే పరిస్థితి లేక ఆత్మహత్య చేసుకున్న బాలానగర్ వినాయకనగర్‌కు చెందిన తరుణ్‌రెడ్డి ఘటనతో మేల్కొని ప్రజలు లోన్ యాప్‌లను ఆశ్రయించొద్దని హెచ్చరించారు. ప్రస్తుతంలో లెక్కకు మించిన కొన్ని సంస్థలు రుణాలు ఇస్తామ ని ఫోన్లు చేస్తూ ఆశచూపిస్తున్నారని, వారి ఉచ్చులో చిక్కుకున్నాక డబ్బులు ఇచ్చినట్టే ఇచ్చి పూర్తి డేటాను సంపాదించి రుణం ఇచ్చిన వారికి నరకం చూపిస్తున్నారని వివరించారు. ఫోన్లలో మనకు తెలియకుండా కొన్ని మెస్సేజ్‌లు, యాప్‌లు వస్తున్నాయని, వాటిని ఓపెన్ చేసిన మొత్తం డేటాను హ్యాక్ చేస్తున్నారని తెలిపారు. పిల్లలకు ఆండ్రాయిడ్ ఫోన్లు కొనిస్తే తప్పులేదు.. కానీ వారు ఏం చేస్తున్నారు.. ఫోన్‌లో ఏం చూస్తున్నారు.. సోషల్ మీడియాలో వచ్చే పోస్టింగ్‌లు, యాప్‌లపై తల్లీ తండ్రులు నిఘా పెట్టాలన్నారు. యాప్‌ల ద్వార డబ్బు పోయి న, హాకర్ల నుంచి లోన్ యాప్ నిర్వాహకుల నుంచి ఒత్తిళ్ల బెదిరింపులు వస్తే వెంటనే తమను ఆశ్రయించాలని సూచించారు.

మంత్రి జూపల్లిని కలిసిన పాలమూరు వాసులు



పట్నంలో పాలమూరు బిడ్డలు సంక్షేమ సంఘం కార్యాలయం ప్రారంభోత్సవం, సంస్థ ఆవిష్కరణకు రావాలని సంఘం సభ్యులు గురువారం మంత్రి జూపల్లి కృష్ణారావును మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానం అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్నంలో పాలమూరు బిడ్డలు సంక్షేమసంఘం సభ్యులు ఎంఎ కరీమ్, రవీందర్, చంద్రశేఖర్, సత్యం, కుర్మయ్య, బంగారి, సాయనన సత్యనారాయణ, ఆర్టీసీ ఆనంద్, సాయి తదితరులు పాల్గొన్నారు.

- హైదర్‌నగర్, జనవరి 23(ఆంధ్రజ్యోతి)

జీహెచ్‌ఎంసీ కమిషనర్‌కు వినతి



ఓల్డుబోయినపల్లి మెయిన్ రోడ్డు దుబాయ్ గేటు నుంచి ప్రియదర్శిని హోటల్ వరకు రోడ్డు విస్తరణ పనులు చేపట్టాలని గురువారం ఎమ్మెల్యే కృష్ణారావు ఆధ్వర్యంలో జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఇలంబర్తిని కలిసి వినతిపత్రం అందజేస్తున్న కార్పొరేటర్ నర్సింహ్మయాదవ్

- ఓల్డుబోయినపల్లి, జనవరి 23(ఆంధ్రజ్యోతి)

'నిధులు మంజూరు చేయండి'

కూకట్‌పల్లి, జనవరి 23(ఆంధ్రజ్యోతి): మూసాపేట డివిజన్ పరిధిలో సమస్యల పరిష్కారానికి నిధులు మంజూరు చేయాలని మాజీ కార్పొరేటర్ తూము శ్రవణ్‌కుమార్ కోరారు. గురువారం జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఇలంబర్తిని కలిసి వినతిపత్రం అందజేశారు. ముసాపేట శ్మశానవాటికలో మౌలిక సదుపాయాలు కల్పించాలనీ, కబీర్‌నగర్ కమ్యూనిటీహల్ శిథిలావస్థలో ఉందనీ నూతన కమిటీ నిర్మాణం, జనతానగర్, చైతన్యనగర్‌లో రోడ్లు, బబ్బుగూడలో నాలా రిటైలింగ్ పనులు, పాండురంగనగర్‌లో మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్, ఇండోర్ బ్యాడ్మింటన్ కోర్టు, మోతీనగర్‌లో రోడ్ల కోసం నిధులు మంజూరు చేయాలని కోరారు. బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

'సమస్యలు పరిష్కరించాలి'

కేపీహెచ్‌బీకాలనీ, జనవరి 23(ఆంధ్రజ్యోతి): కేపీహెచ్‌బీ డివిజన్‌లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు గురువారం జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఇలంబర్తిని కలిసి వినతిపత్రం అందజేశారు. భూగర్భ డ్రైనేజీ, సీసీ రోడ్లు, పార్కులు, క్రీడా ప్రాంగణాల అభివృద్ధి పనులకు నిధులు కేటాయించాలని ఆయన కోరారు.

కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు



కేపీహెచ్‌బీకాలనీ, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి రైతుబజార్‌లో కిలో కూరగాయల ధరలు ఇలా ఉన్నాయి. టమోట రూ.11, వంకాయ రూ.28, బెండకాయ రూ.45, పచ్చి మిర్చి రూ.45, బజ్జి మిర్చి రూ.28, కాకరకాయ రూ.38, బీరకాయ రూ.40, క్యాబేజీ రూ.11, బీన్స్ రూ.40, క్యారెట్ రూ.23, గోబి పువ్వు రూ.30, దొండకాయ రూ.45, చిక్కుడు కాయ రూ.45, గోరు చిక్కుడు రూ.28, బీట్‌రూట్ రూ.19, క్యాప్సికం రూ.38, ఆలుగడ్డ రూ.26, కీర రూ.23, దోసకాయ రూ.18, సొరకాయ రూ.20, పొట్లకాయ రూ.20, కంద రూ.65, ఉల్లిపొరక రూ.35, ఉల్లిగడ్డ రూ.39, మామిడి కాయ రూ.15-20, అరటికాయ రూ.8-9, చామగడ్డ రూ.40, ముల్లంగి రూ.5-6, చిలగడ దుంప రూ.28, గుమ్మడికాయ రూ.30, నిమ్మకాయలు రూ.30-40, మునగ కాయలు రూ.10-12, పచ్చిబఠాణి రూ.40, బొప్పాయి రూ.40, పుట్టగొడుగులు రూ.40, ఎండు మిర్చి రూ.200, అల్లం రూ.80, వెల్లుల్లి రూ.340, చింతపండు రూ.140, పండు మిర్చి రూ.80, ఉసిరి రూ.50, కరివేపాకు రూ.80, పర్వల్ రూ.55, పల్లికాయ రూ.60, లోబా రూ.30, ఆ కాకరకాయ రూ.60. పైన పేర్కొన్న ధరలు శుక్రవారం ఉదయం 9.30 గంటల వరకు అందుబాటులో ఉంటాయి.

హైటెక్ సిటీ చౌరస్తాలో నారా లోకేశ్ జన్మదిన వేడుకలు



నారా లోకేశ్ జన్మదిన వేడుకలు నిర్వహిస్తున్న టీటీడీపీ, ఐటీడీపీ నేతలు

హైదరాబాద్ సిటీ, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదిన వేడుకలను ఐటీడీపీ విభాగం ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఐటీ ఉద్యోగుల సంఘం నాయకుడు హరికృష్ణ ఆధ్వర్యంలో హైటెక్ సిటీ చౌరస్తాలో భారీ కేక్‌ను కట్‌చేసి నారా లోకేష్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. తెలుగుదేశం పార్టీ ఆశయాలను బలోపేతం చేస్తూ, ప్రజలకు నిస్వార్థంగా సేవ చేస్తూ, కార్యకర్తలకు అన్నగా అండగా నిలిచి, ఐటీ నిపుణులకు, వ్యాపారవేత్తలకు మద్దతుగా నిలుస్తున్న నారా లోకేష్‌కు గౌరవ సూచకంగా ఈ వేడుకలను నిర్వహించుకున్నామని ఐటీడీపీ అధ్యక్షుడు హరికృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా టీటీడీపీ చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గ కన్వీనర్ కట్ట వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ.. లోకేష్ తండ్రికి తగ్గ తనయుడుగా రాజకీయాల్లో రాణిస్తున్నాడని, యువతను రాజకీయాల్లోకి తీసుకురావాలనే సంకల్పంతో లోకేశ్ ముందుకెళ్తుండడం మంచి పరిణామమన్నారు. కార్యక్రమంలో ఐటీ ఉద్యోగులు సిరాజుద్దీన్, మధుమోహన్, వినోద్, జగదీశ్, కుమార్, బాలక్రిష్ణ, బాల సుబ్రమణ్యం, జనార్దన్, సాయి, చాగంటి హరీశ్, పలువురు టీడీపీ నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

శిల్పకళా వేదికలో 'స్టడీ ట్రైబ్' బెస్ట్ ఫ్యాకల్టీ అవార్డులు

● జేఎన్‌టీయూ మేనేజ్‌మెంట్ కాలేజీ నుంచి ఇద్దరు ఎంపిక


బెస్ట్ ఫ్యాకల్టీ అవార్డును అందుకుంటున్న నవీన్‌కుమార్

హైదరాబాద్ సిటీ, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): విశ్వవిద్యాలయాల్లో అధ్యాపకులకు స్టూడెంట్ ట్రైబ్ (ఎస్‌టీ) బెస్ట్ ఫ్యాకల్టీ అవార్డులను అందజేసింది. శిల్పకళా వేదికలో గురువారం జరిగిన స్టార్ స్టడెడ్ నైట్ కార్యక్రమంలో జేఎన్‌టీయూ మేనేజ్‌మెంట్ కళాశాలకు చెందిన ఇద్దరు అధ్యాపకులు బెస్ట్ ఫ్యాకల్టీ అవార్డులకు ఎంపికయ్యారు. బీబీఏ విభాగం నుంచి మీసాల నవీన్ కుమార్, ఎంబీఏ నుంచి భవానీ.. నిర్వాహకుల చేతులమీదుగా బెస్ట్ ఫ్యాకల్టీ అవార్డులు అందుకున్నారు. అవార్డులు అందుకున్న అధ్యాపకులకు కళాశాల విద్యార్థులు, సహచర ఆచార్యులు అభినందనలు తెలిపారు.

ఈనెల 27న చలో బస్‌భవన్

ఫతేనగర్, జనవరి 23(ఆంధ్రజ్యోతి): ఆర్టీసీ పరిరక్షణ, ఆర్టీసీ ఉద్యోగుల డిమాండ్ల సాధన కోసం జేఏసీ ఆధ్వర్యంలో ఈనెల 27న చలో బస్‌భవన్ కార్యక్రమాన్ని చేపట్టనున్నట్టు టీజీఎస్ ఆర్టీసీ జేఏసీ చైర్మన్, ఎంప్లాయిస్ యూనియన్ జనరల్ సక్రెటరీ ఈదురు వెంకన్న, వైస్ ఛైర్మన్ యం.థామస్‌రెడ్డి సంయుక్తంగా ఓ ప్రకటనలో తెలిపారు. ప్రైవేటు ఎలక్ట్రిక్ బస్సులను పోత్సహిస్తూ ఆర్టీసీని నిర్వీర్యం చేసేందుకు కుట్ర జరుగుతోందని ఆరోపించారు. ఈకుట్రను తిప్పికొట్టెందుకు బస్ భవన్ వద్ద సమ్మెసైరన్ మోగించనున్నట్టు వారు పేర్కొ న్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ కార్మికులు పాల్గొనాలని పిలుపునిచ్చారు.

రేపటి నుంచి మెగా చెస్ టోర్నమెంట్

హైదరాబాద్ సిటీ, జనవరి 23(ఆంధ్రజ్యోతి): వరాస్ చెస్ అకాడమీ ఆధ్వర్యంలో ఈ నెల 25 నుంచి అండర్ 15 ఆలిండియా మెగా చెస్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నామని అకాడమీ ఫౌండర్, చీఫ్ కోచ్ రాఘవ్ శ్రీవాత్సవ్ వరయోగి తెలిపారు. జాతీయ స్థాయిలో రెండోసారి ఏర్పాటు చేస్తున్న మెగా చెస్ టోర్నమెంట్ విజేతలకు రూ.75 వేల నగదుతోపాటు 50 ట్రోఫీలు అందిస్తామన్నారు. బేగంపేట పాటిగడ్డ జీహెచ్‌ఎంసీ మల్టీపర్పస్ కమ్యూనిటీ హాల్(రసూల్‌పురా మెట్రోస్టేషన్) సమీపంలో నిర్వహిస్తున్న ఈ పోటీల్లో పాల్గొనాలనుకునే వారు 7396847937 నంబర్‌ను సంప్రదించాలని, లేదా వివరాలకు www.varaschessacadamy.com వెబ్‌సైట్ చూడవచ్చని తెలిపారు.

ఘనంగా ఈశాన్య రాష్ట్రాల వ్యవస్థాపక దినోత్సవం

హైదరాబాద్ సిటీ, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): ఈశాన్య రాష్ట్రాల వ్యవస్థాపక దినోత్సవాన్ని నగరంలోని రాజ్‌భవన్‌లో గురువారం ఘనంగా నిర్వహించారు. హెచ్‌సీయూలోని మేఘాలయ, మణిపూర్, త్రిపుర రాష్ట్రాలకు చెందిన విద్యార్థులు, ఆచార్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ జ్యోతి వెలిగించి ఈ వేడుకలను ప్రారంభించారు. అనంతరం గవర్నర్ విద్యార్థులను, ఆచార్యులను ఉద్దేశించి ప్రసంగించారు. వివిధ రాష్ట్రాల వ్యవస్థాపక దినోత్సవాలను ఒకే వేదికపై జరుపుకోవడం.. బహుళ సంస్కృతుల స్వరూపం ఒక్కతాటిపైకి వచ్చినట్లయిందన్నారు. ఇది జాతీయతా వాదానికి ఆదర్శంగా, భిన్నత్వంలో ఏకత్వం అనే భావాన్ని వెలువరించిందన్నారు. వివిధ రంగాలకు చెందిన వారు హైదరాబాద్‌లో నివసిస్తున్న ప్రజల భాగస్వామ్యంతో ఈ తరహా కార్యక్రమాలను నిర్వహించుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా గవర్నర్‌ను ఈశాన్య రాష్ట్రాలకు చెందిన డాక్టర్ బరిలాంగ్ మావ్లాంగ్, డాక్టర్ గ్రేసియస్ మేరీ టెమ్సన్ జ్ఞాపికలతో సత్కరించారు. అంతకుముందు యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ విద్యార్థులు మేఘాలయ రాష్ట్ర హోదాను ప్రశంసిస్తూ ప్రేరణాత్మక గీతాన్ని ఆలపించారు.

పేకాటస్థావరంపై పోలీసుల దాడి

అల్లాపూర్, జనవరి 23(ఆంధ్రజ్యోతి): విశ్వసనీయ సమాచారం మేరకు యూసుఫ్ నగర్‌లో పేకాట స్థావరంపై అల్లాపూర్ పోలీసులు దాడి చేసి ఎనిమిది మందిని అరెస్టు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బుధవారం రాత్రి 8 గంటల సమయంలో అల్లాపూర్ డివిజన్ యూసుఫ్ నగర్‌లోని ఓ భవనంలోని ఫ్లాట్‌లో పేకాట ఆడుతున్నారనే సమాచారం మేరకు అక్కడ సోదా నిర్వహించిన 8 మొబైల్ ఫోన్లు, రూ. 22,500 నగదును స్వాధీనం చేసుకున్నారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

వేలం పేరుతో ప్రజలను మోసం చేస్తున్న హౌసింగ్ బోర్డు

● రోడ్ల విస్తరణలో ప్లాట్లు పోయే ప్రమాదం ఉంది: ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



హైదర్‌నగర్, జనవరి 23(ఆంధ్రజ్యోతి): ప్లాట్ల వేలం పేరుతో ప్రజలను మోసం చేయొద్దని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు హౌసింగ్‌బోర్డు అధికారులకు సూచించారు. హౌసింగ్ బోర్డు అధికారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని, మున్సిపల్ చట్టాలు, మాస్టర్ ప్లాన్‌ను పరిగణలోకి తీసుకోకుండా ప్లాట్లను అమ్ముకుని సొమ్ముచేసుకోవడమే ధ్యేయంగా పనిచేయడం సిగ్గుచేటని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రధానంగా హైదరాబాద్ మాస్టార్ ప్లాన్ ప్రకారం కేపీహెచ్‌బీ కాలనీ 7వ ఫేజ్ నుంచి గోపాల్‌నగర్ వైపు 200 అడుగుల నిర్ణయించిన రోడ్డుకు పక్కన ఉన్న 146గజాలు, 78(50)గజాల రెండు ప్లాట్లకు, 80పీట్ల రోడ్లను చూపుతూ అమ్మకానికి పెట్టడంవల్ల మోసం చేస్తున్నారని విమర్శించారు. ఈ రెండు ప్లాట్లు కొనుగో లు చేసే వారు రేపటి రోజున ప్లాట్లు కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. అధికారులు మాత్రం రోడ్డులో ప్లాట్లు పోతే జీహెచ్‌ఎంసీ నష్టపరిహారం కింద టీడీఆర్ ఇస్తారని చెబుతున్నారని అలా చూసిన సరే ప్లాటు కొన్న ధరకు టీడీఆర్ ధరతో పోలిస్తే పావువంతు కూడా రాదన్నారు. ప్రజలను మోసం చేయడమే లక్ష్యంగా హౌసింగ్ బోర్డు భూములను వేలం వేయ్యడం పై ఆయన తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. నిజానికి వేలానికి పెట్టిన 24ప్లాట్లలో 1,2 మినహా ఏ ఒక్క ప్లాటు కూడా వాస్తు ప్రకారం చూసిన చివరకు ఇళ్ల నిర్మాణం కోసం జీహెచ్‌ఓఎంసీ అనుమతుల ప్రకారం చూసినా ఏకటి కూడా ఉపయోగపడదన్నారు. కూకట్‌పల్లి ప్రాంతంలోని ప్రజలు హౌసింగ్ బోర్డు భూములను కొనుగోలు చేసేముందు అన్ని రకాలుగా పరిశీలించి ముందుకు సాగాలని సూచించారు. ఒకసారి కొనుగోలు చేసిన తర్వాత హౌసింగ్‌బోర్డుకానీ, ఇతర అధికారులుకానీ బాధ్యత వహించరని గుర్తించాలన్నారు. నిజంగా నివాస యోగ్యమైన స్థలం ఉంటే కొనుగోలు చేయ్యవచ్చని, శుక్రవారం జరిగే వేలం ప్రక్రియలో పాల్గొనే ప్రజలు తప్పని సరిగా ముందస్తుగా అన్ని పరిశీలించుకుని కొనుగోలు చేయాలని తెలిపారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ

కేపీహెచ్‌బీ డివిజన్‌కు చెందిన సిహెచ్ సతీష్ ఆస్పత్రిలో చికిత్స పొంది ఆస్పత్రి బిల్లుల కోసం సీఎం సహాయనిధికి దరఖాస్తు చేసుకున్నాడు. దీంతో అతనికి మంజూరైన రూ.2లక్షలు కూకట్‌పల్లిలోని క్యాంపు కార్యాలయంలో గురువారం ఎమ్మెల్యే మాధరం కృష్ణారావు చేతుల మీదుగా అందజేశారు.


దరఖాస్తులను తీసుకుంటున్న కమిషనర్ శ్రీహరి

మళ్లీ కొత్త దరఖాస్తులా?

● అధికారుల తీరుపై మండి పడుతున్న ప్రజలు
● ముగిసిన వార్డు సభలు

పేట్‌బషీరాబాద్, జనవరి 23(ఆంధ్రజ్యోతి) : సంక్షేమ పథకాల వార్డు సభలు మంగళ వారం ప్రారంభమైన కొంపల్లి మున్సిపాలిటీలో గురువారంతో ముగిశాయి. మున్సిపాలి టీలోని 13, 15, 17, 14, 16, 18 వార్డుల్లో నిర్వహించిన సభలను చైర్మన్ సన్నా శ్రీశైలం యాదవ్ ప్రారంభించారు. ప్రభుత్వ మార్గదర్శకాలను వార్డు ప్రజలకు కమిషనర్ శ్రీహరి వివరించారు. రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా, దరఖాస్తుదారుల జాబి తాలను వార్డు సభలో చదువుతుండగా ప్రజలు తమ పేర్లు ఎందుకు రాలేదని అధికారులను నిలదీశారు. మళ్లీ దరఖాస్తులను తీసుకోవడమే తప్ప ప్రజలకు ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు వస్తాయో లేదో అని ప్రజలు తమ అసహనాన్ని వ్యక్తం చేశారు. ప్రజాపాలనలో మున్సిపాలిటీ పరిధిలోని ప్రతీ వార్డులో కౌంటర్లను ఏర్పాటు చేసి, దరఖాస్తులను స్వీకరించిన విషయం తెలిసిందే. ఇదే దరఖాస్తులో గృహజ్యోతి, మహాలక్ష్మి, రూ.5 వందలకే గ్యాస్ సిలెండర్, ఇందిరమ్మ ఇళ్ల కోసం పొందుపరిచారు. ప్రభుత్వం ఊరించడమే తప్ప ప్రజలకు చేసిందేమి లేదని బీఆర్ఎస్ నాయకులు మండిపడుతున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ రత్లావత్ గంగయ్యనాయక్, కౌన్సిలర్లు రవియాదవ్, బైరి సరితా, లక్ష్మి, దప్పు కిరణ్, చింతల రవీందర్, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

అసంపూర్తి పనులతో అవస్థలు

చోద్యం చూస్తున్న అధికారులు

కుత్బుల్లాపూర్, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): ప్రజావసరాలను దృష్టిలో పెట్టుకుని నడుచుకోవాల్సిన అధికారులు ఆ దిశగా వెళ్లడంలేదని తెలుస్తోంది. అభివృద్ధి పనుల విషయంలో ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా కుత్బుల్లాపూర్ సర్కిల్ అధికారుల పనితీరు స్పష్టంగా కనిపిస్తోంది. డివిజన్ పరిధిలోని వాజ్‌పాయినగర్‌లో సుమారు 500 పైచిలుకు మధ్య తరగతి కుటుంబాలు నివసిస్తున్నారు. ఉమ్మడి రాష్ట్రం ఉన్న సమయంలో ఈ బస్తీలో గుడిసెలు వేసుకుని జీవించేవారికి అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం పట్టాలను పంపిణీ చేసింది. అంతర్గత రహదారులు, భూగర్భ డ్రైనేజీ, తాగునీరు, విద్యుత్ తదితర సౌకర్యాలను కూడా కల్పించింది. సంవత్సరాలు గడిచిపోవడంతో పాత పైప్‌లైన్, రోడ్లు శిథిలావస్థకు చేరగా, గత సంవత్సరం కొన్ని రోడ్లను నిర్మించారు. తాగునీరు, డ్రైనేజీ పైప్‌లైన్ పనులు కూడా వేయించారు. ఇంత వరకు బాగానే ఉంది. బస్తీ పైభాగం నుంచి వచ్చే వరదనీరు పారుదలకు కమ్యూనిటీ హాల్ నుంచి పాత ఓపెన్ కాలువ ఉంది. ఆ కాలువ పూర్తిగా మూసుకుపోవడంతో కొత్తగా బాక్స్ డ్రైన్ నిర్మాణానికి సంవత్సరం క్రితమే పనులను ప్రారంభించారు. కానీ అక్కడ


డ్రైన్ బాక్స్‌కు గుంత ఉండటంతో అందులో పడిపోకుండా స్థానికులు ఏర్పాటు చేసిన రేకులు

క్కడ సగం వరకే పనులు పూర్తి చేశారు. ప్రధానంగా 3వ రోడ్డు గోపయ్యగల్లీ నుంచి ప్రసూనగర్ వెళ్లేందుకు పనులను ప్రారంభించారు. కానీ అసంపూర్తిగా పనులు చేయడంతో రాకపోకలు సాగించేందుకు స్థానికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ప్రధానంగా 56-25 నుంచి 56-40 వరకు రోడ్లు మరీ అధ్వానంగా మారాయి. వాహనాల సంగతి దేవుడెరుగు. కనీసం పాదచారులు వెళ్లేందుకు కూడా వీల్లేకుండా పోయింది. వాజ్‌పాయినగర్ నుంచి ప్రసూనగర్ పార్కు వైపు వెళ్లేరోడ్డులో బాక్స్ డ్రైన్ వేసినప్పటికీ ఒకచోట ఫీటు వెడల్పులో వదిలేయడంతో అందులో పాదచారులు రాత్రిపూట పడిపోయే ప్రమాదముందని స్థానికులు రేకులను హెచ్చరిక బోర్డులుగా పెట్టుకున్నారు. ఇక సంజీవయ్యనగర్ వైపు రోడ్డు పూర్తిగా మట్టితో దర్శనమిస్తుంది. సంవత్సరం దాటినా పనులు జరుగక పోవడంతో బస్తీవాసుల కష్టాలు వర్ణనాతీతంగా మారింది. పనులను పూర్తి చేయాలని కొందరు స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులకు మొరపెట్టుకున్నా ప్రయోజనం లేకుండా పోయిందని పలువురు ఆరోపిస్తున్నారు. సంబంధిత అధికారులు స్పందించి పనులను పూర్తి చేయాలని కోరుతున్నారు.


బాక్స్ డ్రైన్ నిర్మించి వదిలేయడంతో నడిచేందుకు కూడా వీల్లేని రోడ్డు


ప్రసూనగర్ వెళ్లే రోడ్డులో డ్రైనేజీ బాక్స్ నిర్మించి వదిలేసిన దృశ్యం

పూర్తి చేయిస్తాం..

ఈ విషయంపై కుత్బుల్లాపూర్ సర్కిల్ ఉప కమిషనర్ నర్సింహను వివరణ కోరగా పనుల్లో కాస్త జాప్యం జరిగిన విషయం వాస్తవమేనన్నారు. వరద కాలువ పనులకు కొందరు అడ్డు చెప్పడంతో నిలిపిపోయాయి. చర్చించిన అనంతరం పనులను ప్రారంభిస్తాం. త్వరలోనే పనులను పూర్తిచేయించి మౌలిక వసతులను కల్పించేందుకు కృషి చేస్తామన్నారు.

ప్రశాంతంగా డివిజన్ వార్డు సభలు


బౌరంపేటలో కొనసాగుతున్న గ్రామ సభ


బాచుపల్లి కమ్యూనిటీ హాల్లో జరిగిన సభలో ప్రజల నుంచి దరఖాస్తులు తీసుకుంటున్న డిప్యూటీ తహసీల్దార్, కార్పొరేటర్

● దరఖాస్తులు సమర్పిస్తున్న లబ్ధిదారులు

దుండిగల్, జనవరి 23(ఆంధ్రజ్యోతి) : దుండిగల్ మున్సిపాలిటీలో 3వ రోజు బౌరంపేటలో పలు వార్డుల్లో వార్డు గ్రామ సభలు ప్రశాంతంగా జరిగాయి. కమిషనర్ సత్యనారాయణ పర్యవేక్షణలో మున్సిపల్ సిబ్బంది ఇప్పటివరకు చేసిన సర్వే వివరాలు, లబ్ధిదారుల లిస్టులను, అందులో ఉన్నవారి పేర్లను చదివి వినిపించారు. ఇప్పటి వరకు దరఖాస్తు చేసుకోని వారు ఎవరైనా ఉంటే దరఖాస్తు చేసుకోవాలని కమిషనర్ కోరగా, కొందరు అక్కడికక్కడే దరఖాస్తులను సిబ్బందికి అందించారు. అర్హులకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం పథకాలు అందుతాయని, ఎక్కడ ఏ సమస్య ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలని కమిషనర్ సూచించారు.

నిజాంపేట్‌లో

నిజాంపేట్ కార్పొరేషన్‌లో పలు 8 డివిజన్లలో కమిషనర్ సాబేరు అలీ ఆదేశాల మేరకు మేనేజర్ పవన్ పర్యవేక్షణలో డివిజన్ సభలు ప్రశాంతగా కొనసాగుతున్నాయి. కొన్ని డివిజన్లలో ప్రజాప్రతినిధులు కూడా పాల్గొంటున్నారు. బాచుపల్లి 19వ డివిజన్‌లో మండల డిప్యూటీ తహశీల్దార్ ప్రభుదాస్, కార్పొరేటర్ కాసాని సుధాకర్, మాజీ ఎంపీటీసీ నందిగామ సత్యనారాయణ, బీఆర్ఎస్ నాయకుడు సతీష్, మున్సిపాలిటీ ఆర్ఓలు పాల్గొని ప్రజల నుంచి నూతన దరఖాస్తులను తీసుకున్నారు. ముందుగా అధికారులు సర్వే ప్రకారం సేకరించిన వివరాలను, పేర్లను బాచుపల్లిలోని కమ్యూనిటీ హాల్లో జరిగిన డివిజన్ సభలో ప్రజల ముందు ఉంచారు.


వార్డు కార్యాలయాన్ని సందర్శించిన బీజేపీ నాయకులు

గ్రామ సభల్లో దరఖాస్తులు స్వీకరించాలి

షాపూర్‌నగర్, జనవరి 23(ఆంధ్రజ్యోతి): సూరారం డివిజన్ వార్డు కార్యాలయాన్ని గురువారం భారతీయ జనతా పార్టీ నాయకులు ప్రజాపాలన సందర్భంగా పరిశీలించారు. ఈ సందర్భంగా డివిజన్ పరిధిలోని వార్డు కార్యాలయాల్లో జరుగుతున్న గ్రామ సభలను సరిగా నిర్వహించడం లేదన్నారు. దీంతో ప్రజలు అయోమయంలో పడి పనులు మానుకొని దరఖాస్తు చేసుకోవడానికి వార్డు కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారన్నారు. వార్డు కార్యాలయాల్లో సిబ్బంది దరఖాస్తులను నిరాకరించడంతో ప్రజలు అవస్థలు పడుతున్నారన్నారు. కార్యాలయాలకు వచ్చిన లబ్దిదారుల నుంచి దరఖాస్తులు స్వీకరించాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు చెంది శ్రీనివాస్, నాయకులు పత్తి రఘుపతి, ఓబీసీ రాష్ట్ర ప్రచార కార్యదర్శి సంగీత పాత్ర, ప్రోగ్రామ్ కో- ఆర్డినేటర్ మాసాని రమేష్, సూరారం డివిజన్ ఉపాధ్యక్షులు రవినాయక్, నాయకులు గణేష్ పాత్ర, సిద్దార్థముదిరాజ్, మల్లేషులు పాల్గొన్నారు.


ఎమ్మెల్యే కేపీ వివేకానంద్‌కు సమస్యలను వివరిస్తున్న సంఘం సభ్యులు

ఎమ్మెల్యేను కలిసిన ప్రైవేట్ పాఠశాలల అసోసియేషన్

పేట్‌బషీరాబాద్, జనవరి 23(ఆంధ్రజ్యోతి) : తెలంగాణ రాష్ట్రస్థాయి గుర్తింపు పొందిన ప్రైవేట్ పాఠశాలల అసోసియేషన్ అధ్యక్షులుగా నియమితులైన శివరాత్రి యాదగిరి, సంఘ సభ్యులు ఎమ్మెల్యే కేపీ వివేకానంద్‌ను జీడిమెట్ల డివిజన్ పేట్‌బషీరాబాద్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కలిశారు. ఈ సందర్భంగా వచ్చే నెల 4వ తేదీ నుంచి నిర్వహించనున్న మండల స్థాయి స్పోర్ట్స్ మీట్‌కు హాజరుకావాలని, సమస్యలను వివరించారు. తమ సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని ఎమ్మెల్యే సభ్యులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి పరశురామ్‌గౌడ్, కుత్బుల్లాపూర్ అధ్యక్షుడు శ్రీనివాస్,సెక్రటరీ తిరు పతిరెడ్డి, సభ్యులు నర్శిరెడ్డి, వనజ, అశోక్,చాయా, ప్రవీణ్‌కుమార్, బల్వంత్, శంకుతల పాల్గొన్నారు.


అభివృద్ధి పనులను ప్రారంభించిన మేయర్ కొలన్ నీలారెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్‌రెడ్డి

అభివృద్ధి పనులను ప్రారంభించిన నాయకులు

దుండిగల్, జనవరి 23(ఆంధ్రజ్యోతి) : నిజాంపేట్ కార్పొరేషన్ 12, 14 డివిజన్లలో పలు అభివృద్ధి పనులకు మేయర్ కొలన్ నీలారెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్‌రెడ్డిలు స్థానిక కార్పొరేటర్లతో కలిసి గురువారం ప్రారంభోత్సవాలు చేశారు. వెంకట్రాయనగర్ 12, 14 డివిజన్లలో సెట్విన్ కాలనీలో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ, సాయినాధ్ కాలనీ శివాలయం వద్ద టాయిలెట్స్‌ను ప్రారంభించారు. నిజాంపేట్ మెయిన్ రోడ్డులో మంజీర వాటర్ ట్యాంక్ వద్ద మరికొన్ని అభివృద్ధి పనులకు గురువారం ప్రారంభోత్సవాలు చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ రాజేశ్వరి, దివాకర్ శ్రీనివాస్‌రెడ్డి, తలారి వీరేష్, కొలన్ రాజశేఖర్‌రెడ్డి, టేకుల ప్రవీణ్‌రెడ్డి, ఇందిర, మాజీ సర్పంచ్ నాగేష్‌చారి, జగన్ యాదవ్, శ్రీకాంత్‌రెడ్డిలతో పలు డివిజన్ల ప్రజల పాల్గొన్నారు.


కమ్మ సేవాసంఘం నూతన క్యాలెండర్ ఆవిష్కరణలో పాల్గొన్న జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్

నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

దుండిగల్, జనవరి 23(ఆంధ్రజ్యోతి) : కమ్మ సేవాసమితి 2025 నూతన క్యాలెండర్‌ను బహదూర్‌పల్లిలోని కమ్మ సేవాసమితి భవనంలో గురువారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ కూకట్‌పల్లి కాంగ్రెస్ ఇన్‌చార్జి బండి రమేష్, కృష్ణప్రసాద్, నిజామాబాద్ నుంచి శ్రీనివాస్, ఖమ్మం నుంచి రత్నాకర్, వరంగల్ నుంచి ప్రసాద్, కమ్మ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బొడ్డు రవి శంకర్, సెక్రటరీ బొబ్బా రంగారావు, వీరబాబు, కమ్మ సంఘం సభ్యులు ఉన్నారు.


కార్పొరేటర్లను సన్మానిస్తున్న అంతయ్యగౌడ్

చిత్తారమ్మ అమ్మవారిని దర్శించుకున్న కార్పొరేటర్లు

షాపూర్‌నగర్, జనవరి 23(ఆంధ్రజ్యోతి): గాజులరామారం శ్రీచిత్తారమ్మ జాతరలో భాగంగా గురువారం కార్పొరేటర్లు మంత్రి సత్యన్నారాయణ, కొలుకుల జగన్, మాజీ కార్పొరేటర్ సురేష్‌రెడ్డిలు అమ్మవారిని దర్శించుకొన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ కూన అంతయ్యగౌడ్ వారిని శాలువాలతో సన్మానించారు. జాతర ఆరవరోజున అమ్మవారికి పసుపు కుంకుమ, తలంబ్రాల పూజలకు మహిళా భక్తులు పెద్దఎత్తున వచ్చి పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆలయకమిటీ ప్రధాన కార్యదర్శి ఆర్.బాల్‌రాజ్, డైరెక్టర్‌లు ఆర్. నర్సింహ, సత్తెయ్య, క్రిష్టారెడ్డి, జి. నర్సింహ, పెంటారెడ్డి, ముఖ్య సలహాదారులు డి. ఇంద్రసేనారెడ్డి, ఏ. ఇంద్రసేనాగుప్త, పి. శంకర్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, భక్తులు పాల్గొన్నారు.

అండర్ 15 ఆలిండియా మెగా చెస్ టోర్నమెంట్

● వరాస్ చెస్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహణ

హైదరాబాద్ సిటీ, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): వరాస్ చెస్ అకాడమీ ఆధ్వర్యంలో ఈ నెల 25 నుంచి అండర్ 15 ఆలిండియా మెగా చెస్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నామని అకాడమీ ఫౌండర్, చీఫ్ కోచ్ రాఘవ్ శ్రీవాత్సవ్ వరయోగి తెలిపారు. జాతీయ స్థాయిలో రెండోసారి ఏర్పాటు చేస్తున్న మెగా చెస్ టోర్నమెంట్ విజేతలకు రూ.75 వేల నగదుతోపాటు 50 ట్రోఫీలు అందిస్తామన్నారు. బేగంపేట పాటిగడ్డ జీహెచ్ఎంసీ మల్టీపర్పస్ కమ్యూనిటీ హాల్(రసూల్‌పురా మెట్రోస్టేషన్) సమీపంలో నిర్వహిస్తున్న ఈ పోటీల్లో పాల్గొనాలనుకునే వారు 7396847937 నంబర్‌ను సంప్రదించాలని, లేదా వివరాలకు www.varaschessacadamy.com వెబ్‌సైట్ చూడవచ్చని తెలిపారు.

సీపీఎం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలి

షాపూర్‌నగర్, జనవరి 23(ఆంధ్రజ్యోతి): సీపీఎం రాష్ట్ర నాలుగో మహాసభలను జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కీలుకాని లక్ష్మణ్ పిలుపునిచ్చారు. సూరారం డివిజన్ షాపూర్‌నగర్‌లోని పార్టీ కార్యాలయం వద్ద మహాసభల వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్ర మహాసభలు ఈ నెల 25న సంగారెడ్డిలో జరుగుతాయని, బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో పి.అంజయ్య, శ్రీనివాస్, దేవదానం, లక్ష్మీ, పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

పెట్టుబడులకు గమ్యస్థానంగా అసోం

● రాష్ట్ర మంత్రి డాక్టర్ రనోజ్ పెగు
● హైదరాబాద్‌లో 'అడ్వాంటేజ్ అసోం 2.0' రోడ్డు షో

బంజారాహిల్స్, జనవరి 23(ఆంధ్రజ్యోతి): పెట్టుబడులను ఆకర్షించేందుకు అసోంను అన్ని రకాలుగా సిద్ధం చేస్తున్నట్టు ఆ రాష్ట్ర విద్యా, గిరిజన వ్యవహారాలశాఖ మంత్రి డాక్టర్ రజోన్ పెగు పేర్కొన్నారు. సింగిల్ విండో ద్వారా పెట్టుబడులకు క్లియరెన్స్ ఇస్తున్నట్టు చెప్పారు. అసోంలోని గౌహతిలో ఫిబ్రవరి 25, 26 తేదీలలో 'అడ్వాంటేజ్ అసో 2.0' పేరుతో నిర్వహించనున్న పెట్టుబడులు, మౌలిక సదుపాయాల సదస్సుకు పెట్టుబడిదారులను సమాయత్తం చేయడమే లక్ష్యంగా బంజారాహిల్స్ తాజ్ కృష్ణలో రోడ్డు షో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసోంలో ఉన్న అవకాశాలు జాతీయ, అంతర్జాతీయ సంస్థలను ఆకట్టుకుంటున్నాయన్నారు. కమ్యూనికేషన్, మౌలిక సదుపాయాలు, పరిశ్రమల అభివృద్ధిలో ప్రగతి సాధించినట్టు చెప్పారు. విద్యా రంగంలో సాంకేతికతను వినియోగిస్తూ.. వ్యవస్థలను విప్లవాత్మకంగా మార్చామన్నారు. పాఠశాలల కోసం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత మేనేజ్‌మెంట్ సిస్టమ్‌ను ప్రవేశపెట్టామన్నారు. ఇది ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల మధ్య సంబంధాలను పెంచుతుందన్నారు. మెడికల్, ఇంజనీరింగ్ కాలేజీల సంఖ్యను పెంచినట్టు వెల్లడించారు. దక్షిణ భారతదేశంలో అర్హత కలిగిన యువత ఉద్యోగాల కోసం వలస వెళ్లడాన్ని అరికట్టేందుకు అసోం స్కిల్ యూనివర్సిటీని స్థాపించినట్టు పేర్కొన్నారు. అసోం కార్మిక సంక్షేమ శాఖ అదనపు ప్రధాన కార్యదర్శి బీ కల్యాణ్ చక్రవర్తి మాట్లాడుతూ గడచిన దశాబ్దంలో అసోం అసాధారణ ఆర్థిక వృద్ధిని సాధించిందన్నారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ 29 బిలియన్ల డాలర్ల నుంచి 68 బిలియన్ల డాలర్లకు పెరిగిందని తెలిపారు. 2030 నాటికి 130 బిలియన్ల డాలర్ల లక్ష్యాన్ని చేరుకోవడానికి ప్రణాళికబద్ధంగా ముందుకు సాగుతున్నట్టు వెల్లడించారు. దక్షిణాసియా ప్రాంతాన్ని అసోంతో కలిపే మల్టీ మోడల్ లాజిస్టిక్ పార్కులను ఏర్పాటు చేస్తుండటం ప్రముఖ పెట్టుబడిదారులను ఆకర్షిస్తుందని చెప్పారు. లక్ష కోట్ల పెట్టుబడితో మెగా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రాజెక్టుల మీద దృష్టి సారించి, అసోంను ముఖ్య ఆర్థిక కేంద్రంగా మార్చడంలో ముందడుగు వేస్తున్నట్టు చెప్పారు. కార్యక్రమంలో అకౌంటెంట్ జనరల్(ఆడిట్)) ప్రధాన కార్యదర్శి కేఎస్ గోపీనాథ్ నారాయణన్, వాణిజ్యశాఖ కమిషనర్ ఓజనం ఎస్ సింగ్, ఫిక్కీ తెలంగాణ రాష్ట్ర కౌన్సిల్, వ్యవస్థాపక మేనేజింగ్ డైరెక్టర్, ఉపాధ్యక్షుడు, గజా ఇంజనీరింగ్ ప్రైవేట్ లిమిటెడ్ వీవీ రామరాజు తదితరులు పాల్గొన్నారు.


అడ్వాంటేజ్ అసోం రోడ్డు షోను ప్రారంభిస్తున్న ఆ రాష్ట్ర విద్యా, గిరిజన వ్యవహారాల శాఖ మంత్రి డాక్టర్ రనోజ్ పెగు

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

చేర్యాల, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): కొమురవెల్లి మల్లన్న దర్శనానికి వెళ్లి వస్తుండగా మండలంలోని ఐనాపూర్ గ్రామ శివారులో చోటుచేసుకున్న రోడ్డుప్రమాదంలో ఓ యువకుడు మృతిచెందాడు. మరో యువకుడు గాయాలపాలై అపస్మారకస్థితిలో కొట్టుమిట్టాడుతున్నాడు. హైదరాబాద్ మల్కాజ్‌గిరికి చెందిన ఏగుర్ల సతీశ్(36) స్విగ్గీ ఫుడ్ డెలివరీ కంపెనీలో అసిస్టెంట్ మేనేజర్. గురువారం ఉదయం తనమిత్రులతో కలిసి మొత్తం 8 మంది నాలుగు బైక్‌లపై కొమురవెల్లి మల్లన్న దర్శనం కోసం బయలుదేరారు. వీరి బైక్‌ను రాజీవ్‌రహదారికి సమీపంలోని ఐనాపూర్ గ్రామశివారు మూలమలుపు వద్ద ఎదురుగా వస్తున్న డీసీఎం ఢీకొన్నది. ద్విచక్రవాహనంపై వెనకాల కూర్చున్న సతీశ్ అక్కడికక్కడే దుర్మరణం చెందాడు. డ్రైవింగ్ చేస్తున్న వంశీకి తీవ్రగాయాలై అపస్మారక స్థితికి చేరుకున్నాడు. వంశీని చికిత్స నిమిత్తం హైదరాబాద్‌కు తరలించారు. విషయం తెలిసిన చేర్యాల సీఐ ఎల్‌శ్రీను, ఎస్ఐ రాజు ఘటనా స్థలాన్ని పరిశీలించారు. కుటుంబ సభ్యులకు సమాచారం అందించడంతో కొమురవెల్లికి చేరుకుని పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

రైలు ప్రయాణికురాలి హ్యాండ్ బ్యాగు చోరీ

బర్కత్‌పుర, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): రైలు ప్రయాణికురాలి బంగారు కమ్మలు ఉన్న హ్యాండ్ బ్యాగు లాక్కొని దొంగ పారిపోయాడు. కాచిగూడ రైల్వే సీఐ ఎల్లప్ప తెలిపిన వివరాల ప్రకారం... నగరానికి చెందిన కిష్టమ్మ భర్తతో కలిసి బిక్కనూరు నుంచి కాచిగూడకు కాచిగూడ సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలులో వస్తున్నారు. మహారాష్ట్ర పూర్ణ వద్ద రైలు బోగిలోకి వచ్చిన దొంగ కిష్టమ్మ వద్ద ఉన్న హ్యాండ్ బ్యాగును లాక్కొని పారిపోయాడు. దానిలో ఐదు గ్రాముల బంగారు కమ్మలు, ఒక సెల్‌ఫోన్, 1500 నగదు ఉంది. గురువారం కాచిగూడ రైల్వే పీఎస్‌లో కిష్టమ్మ ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసుకుని తదుపరి విచారణ నిమిత్తం నాందేడ్ రైల్వే పీఎస్‌కు బదిలీ చేసినట్లు సీఐ తెలిపారు.

కూల్చివేతలకు రంగం సిద్ధం చేస్తున్న హైడ్రా

జీడిమెట్ల, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): జగద్గిరిగుట్టలో కబ్జాకు గురైన కోట్ల రూపాయాల విలువ చేసే ప్రభుత్వ, దేవాదాయ భూముల పరిరక్షణకు హైడ్రా సిద్ధమవుతోంది. శ్రీవేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల అనంతరం భారీ ఎత్తున కూల్చివేతలకు రంగం సిద్ధం చేస్తున్నారు. పరికిచెరువులో నిర్మాణాలను తొలగించి యథాస్థితికి తీసుకురావడానికి గూగుల్ మ్యాప్‌లను పరిశీలిస్తున్నారు. కబ్జాదారులు ఎంతటివారైనా వదిలే ప్రసక్తి లేదని హైడ్రా కమిషనర్ రంగనాథ్ స్థానిక నాయకులతో తేల్చిచెప్పినట్టు తెలుస్తుంది. బుధవారం రాత్రి 7 నుంచి 10 గంటల వరకు హైడ్రా కార్యాలయంలో కబ్జాలపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు కూడా పాల్గొన్నారు. దేవాలయ భూములు ప్రభుత్వానికి సంబంధించినవని, ఈ భూములు కొందరు తమకి చెందినవిగా భావించి లబ్ధి పొందుతున్నారని, ఇది చట్టరీత్యా నేరమన్నారు. రెవెన్యూ అధికారులకు అక్కడ ఏర్పాటు చేసుకున్న గోడలను తొలగించాలని ఆదేశాలు జారీ చేశారు. పరికి చెరువుకు సంబంధించి కబ్జాదారులు చెరువును పూడ్చిన ఫొటోలను, వీడియోలను చూసి ఆ స్థలం ప్రభుత్వానిదా? ప్రైవేటుదా? అని రెవెన్యూ అధికారులను ప్రశ్నించారు. ఈ భూములు ప్రభుత్వానివేనని, గతంలో అక్కడ కూల్చివేతలు చేశామని తెలిపారు. పరికి చెరువులో అక్కడ జూన్ 2024 తర్వాత నిర్మించిన నిర్మాణాలను తొలగించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

కొందరు కబ్జాదారులు నిర్మాణాలను కూల్చివేసే ముందు అక్కడ నిర్మించిన ప్రతి కబ్జాను తొలగించాలని కోరారు. తప్పకుండా చర్యలు తీసుకుంటామని హైడ్రా కమిషనర్ తెలిపారు. ఏది ఏమైనా జగద్గిరిగుట్టలో భారీఎత్తున సాగిన కబ్జాలపై హైడ్రా ఉక్కుపాదం మోపడానికి సిద్ధమవుతోంది. త్వరలోనే పోలీసు బందోబస్తు మధ్య కూల్చివేతలు చేపట్టనున్నట్టు తెలుస్తోంది. ఈ సమావేశంలో జగద్గిరిగుట్ట ప్రాంతంలోని వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు. వారి అభిప్రాయాలు తెలిపారు.


పాఠశాల గేటు ముందు నిలిచిన మురుగు

పాఠశాల ముందు మురుగు.. ఇబ్బందుల్లో విద్యార్థులు

కుత్బుల్లాపూర్, జనవరి 23 (ఆంధ్రజ్యోతి) : గాజులరామారం సర్కిల్ చింతల్ డివిజన్ పరిధి భగత్‌సింగ్‌నగర్‌లోని ప్రభుత్వ ప్రాథమిక, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల చుట్టూ మురుగునీటి కూపంగా మారింది. పాఠశాల సమీపంలో ఉన్న వాటర్‌ట్యాంక్ నీటితో పాటు భూగర్భ డ్రైనేజీ మ్యాన్‌హోల్ నుంచి మురుగు లీకవుతుంది. ఆ నీరంతా పాఠశాల ప్రధాన ముఖద్వారం ముందు, ప్రహరీ సమీపంలో నిలుస్తోంది. దీంతో తీవ్ర దుర్గంధం వెదజల్లుతుందని స్థానికులు, విద్యార్థులు తెలుపుతున్నారు. ఈ విషయంపై పలువురు ప్రజావాణిలో ఫిర్యాదు చేసినప్పటికీ ప్రయోజనం లేదని ఆరోపిస్తున్నారు. సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి మురుగునీరు నిలువకుండా చర్యలు తీసుకోవాలని విద్యార్థులు కోరుతున్నారు.

పరీక్ష సరిగా రాయలేదని మనస్తాపంతో బాలిక ఆత్మహత్య

జీడిమెట్ల, జనవరి 23(ఆంధ్రజ్యోతి): మేథ్స్ పరీక్ష సరిగా రాయలేదని మనస్తాపానికి గురైన పదో తరగతి చదువుతున్న బాలిక ఇంట్లోని ఫ్యాన్‌కు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకుంది. చింతల్ గణేష్‌నగర్‌కు చెందిన లక్కా మాణిక్యరెడ్డి కుమార్తె లక్కా త్రిష (15) బాలానగర్‌లోని హెచ్ఏఎల్ సెకండరీ స్కూల్‌లో పదో తరగతి చదువుతోంది. 22న మేథ్స్ పరీక్ష సరిగా రాయలేదని తల్లితో చెప్పి బాధపడింది. బాగా చదువుకుని మంచి మార్కులు తెచ్చుకోవచ్చని తల్లి నచ్చచెప్పింది. తెల్లవారు జామున 4 గంటలకు అలారం పెట్టుకుని చదువుకోవడం త్రిషకు అలవాటు. మృతురాలి సోదరుడు 6 గంటలకు నిద్రలేచి స్టడీ రూమ్‌లో చూడగా త్రిష ఫ్యాన్‌కు ఉరేసుకుని మృతి చెందింది. తమ కుమార్తె పరీక్ష సరిగా రాయలేదని మనస్తాపంతో ఉరేసుకుందని, ఎవరిపై ఎలాంటి అనుమానం లేదని జీడిమెట్ల పోలీసులకు కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసునమోదు చేసుకుని, శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీకి తరలించారు. దర్యాప్తు చేస్తున్నారు.

ఓపెన్ ఇంటర్ అడ్మిషన్స్ గడువు తత్కాల్ స్కీమ్ కింద మరోసారి పొడిగింపు

దుండిగల్, జనవరి 23(ఆంధ్రజ్యోతి) : ఓపెన్ ఇంటర్ అడ్మిషన్స్ గడువును తత్కాల్ స్కీమ్ కింద మరోసారి పొడిగించినట్లు రాష్ట్ర డైరెక్టర్ శ్రీహరి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 27 నుంచి 29 వరకు తత్కాల్ అడ్మిషన్లు కొనసాగుతాయి. ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని ఆయన కోరారు. అడ్మిషన్లకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, బహదూర్‌పల్లిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అసిస్టెంట్ కో-ఆర్డినేటర్ పిడమర్తి ఉపేందర్‌ను సంప్రదించాలని కోరారు.

హైటెక్ సిటీ చౌరస్తాలో నారా లోకేష్ జన్మదిన వేడుకలు



నారా లోకేష్ జన్మదిన వేడుకలు నిర్వహిస్తున్న టీటీడీపీ, ఐటీడీపీ నేతలు

హైదరాబాద్ సిటీ, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదిన వేడుకలను ఐటీడీపీ విభాగం ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఐటీ ఉద్యోగుల సంఘం నాయకుడు హరికృష్ణ ఆధ్వర్యంలో హైటెక్ సిటీ చౌరస్తాలో భారీ కేక్‌ను కట్‌చేసి నారా లోకేష్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. తెలుగుదేశం పార్టీ ఆశయాలను బలోపేతం చేస్తూ, ప్రజలకు నిస్వార్థంగా సేవ చేస్తూ, కార్యకర్తలకు అన్నగా అండగా నిలిచి, ఐటీ నిపుణులకు, వ్యాపారవేత్తలకు మద్దతుగా నిలుస్తున్న నారా లోకేష్‌కు గౌరవ సూచకంగా ఈ వేడుకలను నిర్వహించుకున్నామని ఐటీడీపీ అధ్యక్షుడు హరికృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా టీటీడీపీ చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గ కన్వీనర్ కట్టు వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ.. లోకేష్ తండ్రికి తగ్గ తనయుడుగా రాజకీయాల్లో రాణిస్తున్నాడని, యువతను రాజకీయాల్లోకి తీసుకురావాలనే సంకల్పంతో లోకేశ్ ముందుకెళ్తుండడం మంచి పరిణామమన్నారు. కార్యక్రమంలో ఐటీ ఉద్యోగులు సిరాజుద్దీన్, మధుమోహన్, వినోద్, జగదీశ్, కుమార్, బాలక్రిష్ణ, బాల సుబ్రమణ్యం, జనార్ధన్, సాయి, చాగంటి హరీశ్, పలువురు టీడీపీ నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

శిల్పకళా వేదికలో 'స్టడీ ట్రైబ్' బెస్ట్ ఫ్యాకల్టీ అవార్డులు

● జేఎన్‌టీయూ మేనేజ్‌మెంట్ కాలేజీ నుంచి ఇద్దరు ఎంపిక

హైదరాబాద్ సిటీ, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): విశ్వవిద్యాలయాల్లో అధ్యాపకులకు స్టూడెంట్ ట్రైబ్ (ఎస్‌టీ) బెస్ట్ ఫ్యాకల్టీ అవార్డులను అందజేసింది. శిల్పకళా వేదికలో గురువారం జరిగిన స్టార్ స్టడెడ్ నైట్ కార్యక్రమంలో జేఎన్‌టీయూ మేనేజ్‌మెంట్ కళాశాలకు చెందిన ఇద్దరు అధ్యాపకులు బెస్ట్ ఫ్యాకల్టీ అవార్డులకు ఎంపికయ్యారు. బీబీఏ విభాగం నుంచి మీసాల నవీన్‌కుమార్, ఎంబీఏ నుంచి భవానీ.. నిర్వాహకుల చేతులమీదుగా బెస్ట్ ఫ్యాకల్టీ అవార్డులు అందుకున్నారు. అవార్డులు అందుకున్న అధ్యాపకులకు కళాశాల విద్యార్థులు, సహచర ఆచార్యులు అభినందనలు తెలిపారు.



బెస్ట్ ఫ్యాకల్టీ అవార్డును అందుకుంటున్న నవీన్‌కుమార్

రేపటి నుంచి మెగా చెస్ టోర్నమెంట్

● వరాస్ చెస్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహణ

హైదరాబాద్ సిటీ, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): వరాస్ చెస్ అకాడమీ ఆధ్వర్యంలో ఈ నెల 25 నుంచి అండర్ 15 ఆలిండియా మెగా చెస్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నామని అకాడమీ ఫౌండర్, చీఫ్ కోచ్ రాఘవ్ శ్రీవాత్సవ్ వరయోగి తెలిపారు. జాతీయ స్థాయిలో రెండోసారి ఏర్పాటు చేస్తున్న మెగా చెస్ టోర్నమెంట్ విజేతలకు రూ.75 వేల నగదుతోపాటు 50 ట్రోఫీలు అందిస్తామన్నారు. బేగంపేట పాటిగడ్డ జీహెచ్‌ఎంసీ మల్టీపర్పస్ కమ్యూనిటీ హాల్(రసూల్‌పురా మెట్రోస్టేషన్) సమీపంలో నిర్వహిస్తున్న ఈ పోటీల్లో పాల్గొనాలనుకునే వారు 7396847937 నంబర్‌ను సంప్రదించాలని, లేదా వివరాలకు www.varaschessacadamy.com వెబ్‌సైట్ చూడవచ్చని తెలిపారు.

మియాపూర్‌లో సినీ దర్శకుడు అదృశ్యం

మియాపూర్, జనవరి 23(ఆంధ్రజ్యోతి): ఓ సినీ దర్శకుడు అదృశ్యమైయ్యాడు. ఈ సంఘటన మియాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... మియాపూర్ ఫ్రెండ్స్‌కాలనీ, ఎస్‌వీహెచ్ ప్లాజాలో ఉంటున్న ఓం రమేష్‌కృష్ణ(46) సినీ పరిశ్రమలో దర్శకుడు. ఈనెల 4వ తేదీ ఉదయం బయటకు వెళ్లి తిరిగి రాలేదు. అతడి భార్య, కుటుంబ సభ్యులు తెలిసిన ప్రాంతాల్లో వెతికినా ఆచూకీ తెలియలేదు. దీంతో అతడి భార్య శ్రీదేవి మియాపూర్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు. ఓం రమేష్‌కృష్ణ ఫోన్ ఆన్‌లోనే ఉందని, ఎవరు ఫోన్ చేసినా ఆన్సర్ చేయడం లేదు. లోకేషన్ చెన్నై పరిసర ప్రాంతాల్లో ఉన్నట్టు చెబుతున్నారు.



అదృశ్యమైన ఓం రమేష్‌కృష్ణ

24 వారాలకే శిశువు జననం

● విష్ణు పారమిత ఆస్పత్రిలో చికిత్స

చందానగర్, జనవరి 23(ఆంధ్రజ్యోతి): 24 వారాలకే జన్మించిన నవజాత శిశువుకి చందానగర్‌లోని విష్ణు పారమిత ఆస్పత్రి వైద్యులు 65రోజుల పాటు ఐసీయూలో వైద్యం అందించి ప్రాణం పోశారు. గురువారం విష్ణు పారమిత ఆస్పత్రి డాక్టర్ విష్ణువర్ధన్‌రెడ్డి, డాక్టర్ దుర్గాప్రసాద్, డాక్టర్ అరుణ విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. బొల్లారంకు చెందిన కీర్తికి 24వారాలకే పురిటి నొప్పులు రావడంతో ఆస్పత్రికి వెళ్లే దారిలోనే ఆడ శిశువుకి జన్మనిచ్చింది. 750 గ్రాముల బరువుతో పుట్టిన ఆడ శిశువుని వెంటనే చందానగర్‌లోని విష్ణు ఆస్పత్రికి తీసుకొచ్చారు. వైద్యులు ఐసీయులో భర్తీచేసి 24గంటల పాటు ఆధునిక యంత్ర పరికరాలతో మెరుగైన వైద్యసేవలు అందించారు. ప్రీమెచ్యూర్ శిశువులకు సాధారణంగా పాక్షికంగా అభివృద్ధి చెందిన అవయువాలు ఉండడం వల్ల ఊపిరితిత్తులు గుండె, పేగులు, రోగనిరోధక వ్యవస్థలకు వచ్చిన సమస్యలకు చికిత్స చేశారు. ఉష్ణోగ్రత నియంత్రణకై ఇంకుబేటర్ వార్మర్లను ఉపయోగించి వైద్యం అందించారు. ప్రస్తుతం రెండునెలలో శిశువు ఒకటిన్నర కిలోల బరువు ఉంది. దీంతో తల్లిదండ్రులు ఆస్పత్రి వైద్యులకు కృతజ్ఞతలు తెలిపారు.



చికిత్స పొందుతున్న శిశువు

మహీంద్ర షోరూంలో అగ్ని ప్రమాదం



మంటలను ఆర్పుతున్న ఫైర్ సిబ్బంది

గచ్చిబౌలి, జనవరి 23(ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి పరిధిలోని కొత్తగూడ మహీంద్రా షోరూంలో భారీ అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. గురువారం రాత్రి 10.30 గంటల సమయంలో ఒక్కసారిగా మంటలు వచ్చాయి. దీంతో సమీపంలోని ప్రజలతో పాటు రోడ్డు మీద వెళ్లే వారు ఒక్కసారిగా పరుగులు తీశారు. షోరూం నిండా పెద్దఎత్తున మంటలు వ్యాపించాయి. ఈ ప్రమాదంలో షోరూమ్‌లోని సామగ్రి పూర్తిగా కాలిపోగా, అందులో ఉన్న కార్లు సైతం కాలిపోయాయి. అగ్ని ప్రమాదం సమాచారం తెలిసిన వెంటనే మాదాపూర్ ఫైర్ స్టేషన్ నుంచి 3 ఫైరింజన్లు సంఘటనా స్థలానికి చేరుకొని మంటలను ఆర్పేందుకు ప్రయత్నించారు. ప్రమాదం ఎలా జరిగింది అన్నది తెలియాల్సి ఉంది.

రోడ్డు విస్తరణ పనుల్లో అలసత్వం

● అధికారుల సమన్వయ లోపంతో అసంపూర్తిగా పనులు
● గుంతలు తవ్వి రోడ్లపైనే మట్టికుప్పలు
● ఇబ్బంది పడుతున్న వాహనదారులు



డీఎల్‌ఎఫ్ రోడ్డులో అంసంపూర్తిగా మిగిలిన రోడ్డు విస్తరణ పనులు

రాయదుర్గం, జనవరి 23(ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి ప్రాంతంలో రహదారుల విస్తర్ణ, మరమ్మతుల పేరుతో తవ్వి నెలల తరబడి అలానే వదిలేయడంతో ఈ రోడ్ల వెంబడి వాహన దారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా ట్రిపుల్‌ఐటీ సర్కిల్, డీఎల్‌ఎఫ్, టీఎన్‌జీవో కాలనీ, గోపన్‌పల్లి, ఎన్టీఆర్ నగర్, మియాపూర్, కొత్తగూడ, రాయదుర్గం, గచ్చిబౌలి ప్రాంతాల్లో పలు రోడ్ల మరమ్మతులు, విస్తర్ణ వంటి కారణాలతో జీహెచ్‌ఎంసీ రోడ్ల విభాగం అధికారులు రోడ్లను తవ్వి వాటిని పూర్తిచేయకుండా మధ్యలోనే వదిలేస్తున్నారు. దీంతో రాకపోకలు సాగించే వారు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

డీఎల్‌ఎఫ్ నుంచి ట్రిపుల్‌ఐటీ సర్కిల్‌కు వచ్చే వాహన దారులు అసంపూర్తిగా మిగిలిపోయిన రోడ్డు విస్తర్ణ పనులతో ఉదయం, సాయంత్రం తీవ్ర ట్రాఫిక్ సమస్య ఏర్పడుతోంది. ఈ రోడ్లకు విస్తర్ణ పనులు చేపట్టకముందు వాహనదారులు కనీసం బీటీ రోడ్డు పక్కన ఉన్న మట్టిరోడ్డు వెంట వెళ్లేవారు. ఈ పనుల కారణంగా ఆ ప్రాంతంలో మట్టిని తవ్వి వదిలేయడంతో తప్పనిసరిగా ఇరుకుగా ఉన్న బీటీ రోడ్డుపైనుంచే వాహనదారులు వెళ్లాల్సి వస్తోంది. ముఖ్యంగా ఉదయం, సాయంత్రం కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోతున్నాయి. ఈ సమస్యను వెంటనే పరిష్కరించాలని, తవ్విన రోడ్లకు మరమ్మతులు చేపట్టి పనులు పూర్తిచేసి వాహనదారులకు వినియోగంలోకి తీసుకురావాలని కోరుతున్నారు. రోడ్డు పనులను పూర్తిచేయాలని జీహెచ్‌ఎంసీ అధికారులకు అనేక మార్లు వాహన దారులు, స్థానికులు ప్రత్యక్షంగా, సోషల్‌మీడియా ద్వారా అధికారుల దృష్టికి తీసుకొచ్చినా వారు స్పందించడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా పనులు పూర్తిచేయాలని కోరుతున్నారు.

పనుల్లో జాప్యం

రోడ్డు విస్తర్ణకు సంబంధించి జీహెచ్‌ఎంసీ సిబ్బంది, స్థానిక విద్యుత్‌శాఖ అధికారుల్లో సమన్వయలోపంతో పనుల్లో జాప్యం జరుగుతోందని ఆరోపణలు ఉన్నాయి. జీహెచ్‌ఎంసీ ఇంజనీరింగ్ విభాగం అధికారులు రోడ్డు విస్తర్ణ పనులను చేపట్టే సమయంలో రోడ్డును విస్తరిస్తే రోడ్డు మధ్యలోకి విద్యుత్ స్తంభాలు వచ్చే అవకాశం ఉంటుందని జీహెచ్‌ఎంసీ ఇంజనీరింగ్, విద్యుత్ శాఖ అధికారులకు తెలుసు. అయినా ఆ సమస్యలను గుర్తించకుండా అధికారులు ఎవరికివారే పనులు చేస్తున్నారు. అధికారుల సమన్వయలోపం కారణంగానే సమస్య తలెత్తుతోంది. రోడ్డు విస్తర్ణ పనులను చేపట్టే సమయంలో జీహెచ్‌ఎంసీ ఇంజనీరింగ్ విభాగం అధికారులు విద్యుత్‌శాఖ అధికారులతో సమన్వయం చేసుకుని ముందుగా విద్యుత్ స్తంభాలను రోడ్డు పక్కకు మార్చిన తర్వాత రోడ్డు విస్తర్ణ పనులు చేపడితే సకాలంలో పనులు పూర్తిచేసి వాహన దారులకు ఇబ్బందులు లేకుండా చూసేందుకు విలు కలుగుతుంది. కానీ అందుకు విరుద్ధంగా జీహెచ్‌ఎంసీ ఇంజనీరింగ్ విభాగం అధికారులు విద్యుత్ స్తంభాలు తొలగించకుండానే రోడ్డును తవ్వి పనులు ప్రారంభిస్తున్నారు. దీంతో తవ్వేసి అసంపూర్తిగా పనులను మధ్యలోనే వదిలేయాల్సిన పరిస్థితి నెలకొంది. విద్యుత్ స్తంభాలు తొలగిస్తేనే పూర్తిస్థాయిలో రోడ్డు విస్తర్ణ సాధ్యపడదు. ఈ విషయం ఇంజనీరింగ్ అధికారులకు తెలిసిన పట్టికి రోడ్డు నిర్మాణం కోసం మట్టి తవ్వి గుంతలుగా వదిలేస్తున్నారు. తర్వాత విద్యుత్ స్తంభాలు తొలగించాకే పనులు చేస్తామని చెబుతున్నారు. ఇది వాహనదారుల పాలిట శాపంగా మారుతోంది. ఈ సమస్యను ఉన్నతాధికారులు ఇప్పటికైనా గుర్తించి అధికారులను సమన్వయం చేసి రోడ్డు నిర్మాణ పనులు త్వరిగా పూర్తి అయ్యేలా చూడాలని కోరుతున్నారు.



డీఎల్‌ఎఫ్ రోడ్డులో మధ్యలో నిలిచిపోయిన పనులు

ట్రాఫిక్ సమస్య ఎక్కువైంది

విప్రో సర్కిల్‌లో రోడ్డును తవ్వక ముందు మట్టి రోడ్డుపైన వెళ్లేవాళం. ఇప్పుడు రోడ్డు తవ్వి వదిలేయడంతో గతంలో కంటే ట్రాఫిక్ సమస్య ఎక్కువైంది. వాహనాలు బారులు తీరుతున్నాయి. ఈ పనుల్లో వేగం పెంచి త్వరగా పూర్తి చేయాలి. కార్యాలయాలకు వెళ్లొచ్చే సమయంలో ట్రాఫిక్‌లో చిక్కుకొని తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం.

- రమేష్‌గౌడ్, మధురానగర్

పనులు త్వరగా పూర్తిచేయాలి

రోజూ ఉదయం 9 గంటల సమయంలో డీఎల్‌ఎఫ్ రోడ్డు మీదుగా నానక్‌రాంగూడ మీదుగా ఐటీ జోన్‌కు వెళ్తాం. రోడ్డు విస్తర్ణ పేరుతో నెలల తరబడి రోడ్డును తవ్వి వదిలేయడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. గతంలో కంటే సమస్య ఎక్కువైంది. రోడ్డు విస్తర్ణ పనులు త్వరగా పూర్తిచేయాలి.

- చైతన్య, సాఫ్ట్‌వేర్ ఇంజనీర్

వరదనీటి కాల్వల పనుల్లో వేగం పెంచాలి



అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ

గచ్చిబౌలి, జనవరి 23(ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని పలు డివిజన్లలో వరదనీటి కాల్వల విస్తర్ణ కోసం రూ.79.58 కోట్లతో విస్తరించేందుకు నిధులు మంజూరయ్యాయని, త్వరలో పనులు ప్రారంభిస్తామని ఎమ్మెల్యే, పీఏసీ చైర్మన్ అరెకపూడి గాంధీ అన్నారు. గురువారం శేరిలింగంపల్లి జోనల్ కార్యాలయంలో జోనల్ కమిషనర్ ఉపేందర్‌రెడ్డి, శేరిలింగంపల్లి, చందానగర్ సర్కిళ్ల ఇంజనీర్లు ఎస్‌ఎన్‌డీపీ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ.. నియోజకవర్గంలో కొన్ని సంవత్సరాలుగా వరదముంపు సమస్య ఉందని, నాలాల విస్తర్ణ పనులతో లోతట్టు ప్రాంతాలకు ఉపశమనం లభిస్తుందన్నారు. ప్రజా అవసరాల దృష్ట్యా నాలా విస్తర్ణ పనులు ప్రారంభించి త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పనులు జరుగుతున్న సమయంలో ప్రజలకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని, ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని, ప్రధాన రహదారులపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై చర్చించారు. రాబోయే వర్షాకాలం లోపు పనులు పూర్తి అయ్యేలా పనులు ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. అధికారులకు నాలాల విస్తర్ణ పనులపై పలు సూచనలు, సలహాలు ఇచ్చారు.

● ఎస్‌ఎన్‌డీపీ ఫేజ్-2 గఫూర్‌నగర్ కాలనీ నుంచి దుర్గంచెరువు వరకు ఉన్న నాలాను రూ11.50కోట్లతో ఆర్‌సీసీ బాక్సు నిర్మాణం చేపట్టనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. జనార్ధన్‌హిల్స్ కాలనీ నుంచి యూరోకిడ్స్ స్కూల్ వరకు ఉన్న వరదనీటి కాల్వను రూ.13.86కోట్లతో చేపట్టనున్నట్లు తెలిపారు. మియాపూర్ గుర్నాథం చెరువు నుంచి పటేల్ చెరువుకు నాలా నిర్మాణం కోసం రూ.6.80లక్షలతో పనులు చేయనున్నట్లు తెలిపారు. రూ.18.32లక్షలతో పటేల్ చెరువు నుంచి గంగారం పెద్దచెరువు వరకు నాలాను విస్తరించనున్నారు.

నల్లగండ్ల పెద్దచెరువు నుంచి బీహెచ్‌ఈఎల్ చౌరస్తా గ్యాస్‌గోడౌన్ వరకు రూ.23.48లక్షలతో ఆర్‌సీసీ బాక్సు డ్రైన్ నిర్మాణం చేపట్టాలని అధికారులకు సూచించారు. ఈ పనులన్నీ రాబోయే వర్షాకాలం లోపు పూర్తిచేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఎస్‌ఎన్‌డీపీ అధికారులు కోటేశ్వరరావు, ఎస్‌ఈ భాస్కర్‌రెడ్డి, డీఈలు రాజు, వంశీధర్, ఏఈలు వెంకటేష్, మహేందర్‌రెడ్డి, యుగందర్, జీహెచ్‌ఎంసీ ఇంజనీరింగ్ విభాగం ఎస్‌ఈ శంకర్‌నాయక్, ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్లు దుర్గప్రసాద్, కేవీఎస్ రాజు, డీఈలు ఆనంద్, దుర్గప్రసాద్, విశాలాక్షి, శ్రీదేవి, ఏఈలు ప్రశాంత్, ప్రతాప్, జగదీశ్, రషీద్, సంతోష్‌రెడ్డి, సంతోష్, ఎలక్ట్రికల్ విభాగం డీఈ కవిత తదితరులు పాల్గొన్నారు.

డ్రైనేజీ మరమ్మతు పనుల పరిశీలన



మియాపూర్‌లో డ్రైనేజీ మరమ్మతు పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్

మియాపూర్, జనవరి 23(ఆంధ్రజ్యోతి): ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలు తెలుసుకొని ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నామని మియాపూర్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ అన్నారు. గురువారం మియాపూర్ డివిజన్ పరిధిలోని మియాపూర్ గ్రామంలో కొనసాగుతున్న భూగర్భ డ్రైనేజీ పనులను జలమండలి అధికారులు, స్థానిక నాయకులతో కలిసి కార్పొరేటర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మియాపూర్ గ్రామంలో చేపట్టిన భూగర్భ డ్రైనేజీ మరమ్మతు పనులు పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. స్థానికంగా ఎటువంటి సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకొవస్తే తక్షణం పరిశీలించి పరిష్కరిస్తామన్నారు. డ్రైనేజీ, మంజీర మంచినీటి సరఫరా కొరత, తదితర సమస్యలపై అప్రమత్తంగా ఉంటామని, ప్రతి కాలనీలో మౌలిక సదుపాయాలు కల్పించడమే ధ్యేయంగా ముందుకు వెళ్తున్నామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో జలమండలి అధికారులు మేనేజర్ సునీత, వర్క్ ఇన్‌స్పెక్టర్ లింగయ్య, స్థానిక నాయకులు మహేందర్, ముదిరాజ్, వజీర్ తదితరులు పాల్గొన్నారు.

ఆస్తిపన్ను వసూళ్ల టార్గెట్ రీచ్ అయ్యేనా!

● వరుస సర్వేలతో బిజీగా రెవెన్యూ సిబ్బంది



గచ్చిబౌలి, జనవరి 23(ఆంధ్రజ్యోతి): జీహెచ్‌ఎంసీ వెస్ట్‌జోన్ పరిధిలో ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఆస్తిపన్ను వసూళ్లకు పెద్దఎత్తున గండిపడనుంది. జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఇచ్చిన టార్గెట్‌ను అన్ని సర్కిళ్ల అధికారులు చేరుకోలేక పోతున్నారని తెలుస్తోంది. అందుకు కారణంగా రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల వరుస సర్వేలు చేయమని ఆదేశించడం, బిల్లు కలెక్టర్లు, ట్యాక్స్ ఇన్‌స్పెక్టర్లు సర్వేలో పాల్గొనడంతో ఆస్తిపన్ను వసూళ్లలో అంతరాయం ఏర్పడుతోంది. జీహెచ్‌ఎంసీ పరిధిలోనే శేరిలింగంపల్లి వెస్ట్‌జోన్ పరిధి నుంచి పెద్ద మొత్తంలో పనులు వసూలు అవుతున్నాయి. అందుకు అనుగుణంగానే శేరిలింగంపల్లి నుంచి ప్రతి సంవత్సరం రూ.200నుంచి 300కోట్లకు తగ్గకుండా వసూలు అవుతున్నాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో జీహెచ్‌ఎంసీ కమిషనర్ శేరిలింగంపల్లి సర్కిల్‌కు రూ.390.32కోట్లు టార్గెట్‌గా ఇచ్చారు. గురువారం వరకు అధికారులు, బిల్లు కలెక్టర్లు రూ.227కోట్లు మాత్రమే వసూలు చేశారు. దాదాపు రూ.163కోట్లు పనులు వసూలు చేయాల్సి ఉంది.

బిజీ.. బిజీ

రాష్ట్ర ప్రభుత్వం గత నవంబరు చివరి మాసంలోనే కులగణన చేయాలని ఆదేశించింది. ఈసర్వేలో జీహెచ్‌ఎంసీ అన్నిశాఖల అధికారుల నుంచి సిబ్బంది వరకు అందరూ పాల్గొని సర్వేను పూర్తిచేశారు. ఆసర్వే పూర్తి అయిందో లేదో వెంటనే ఇందిరమ్మ ఇళ్లసర్వే, మళ్లీ ఆసర్వే సగం కూడా పూర్తికాకముందే రేషన్‌కార్డుల సర్వే చేయ్యమని ఆదేశాలు ఇచ్చారు. సిబ్బంది ఈ సర్వేలో బిజీగా ఉండడంవల్ల వారు చేయాల్సిన అసలు పని పక్కనపెట్టాల్సి వస్తోంది. దాని ఫలితమే ఈ ప్రస్తుత ఆర్థిక సంవత్సరం చాలా తక్కువ మొత్తంలోనే వసూలు చేసినట్లు తెలుస్తోంది. రాబోయే ఫిబ్రవరి, మార్చి 31వరకు మరో రూ.163కోట్లు ఆస్తిపన్ను వసూలు చేయాల్సి ఉంది. బిల్లు కలెక్టర్లు, ట్యాక్స్ ఇన్‌స్పెక్టర్లు, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్‌కార్డుల సర్వేలోనే మునిగిపోయారు. ఫలితంగా ఆస్తిపన్ను వసూళ్లకు స్వస్తి చెప్పినట్లు తెలుస్తుంది. ఆస్తిపన్ను చెల్లింపుదారులు కొంతమంది స్వచ్ఛందంగా వచ్చి చెల్లిస్తుంటే మరికొంతమంది ఆన్‌లైన్‌లో చెల్లింపు చేస్తున్నట్లు తెలుస్తుంది. ఏదిఏమైన ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో మార్చి 31వరకు జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఇచ్చిన టార్గెట్ చేరుకోలేమని రెవెన్యూ ఉద్యోగులు విచారణ వ్యక్తం చేస్తున్నారు.

టార్గెట్‌ను చేరుకుంటాం : రెవెన్యూ సిబ్బంది

మార్చి 31లోగా కమిషనర్ ఇచ్చిన టార్గెట్‌ను అదిగమిస్తామని అధికారులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. వరుస సర్వేలు ఉండడం వల్ల కొంత ఆస్తిపన్ను వసూళ్లకు ఆటకం కలిగింది నిజమే. అయినా సర్వేలతో పాటు ఆస్తిపన్ను వసూల్లు చేస్తున్నాం. గడువులోగా టార్గెట్ చేరుకుంటామని రెవెన్యూ సిబ్బంది తెలిపారు.

వేలం పేరుతో ప్రజలను మోసం చేస్తున్న హౌసింగ్ బోర్డు

హైదర్‌నగర్, జనవరి 23(ఆంధ్రజ్యోతి): ప్లాట్ల వేలం పేరుతో ప్రజలను మోసం చేయొద్దని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు హౌసింగ్‌బోర్డు అధికారులకు సూచించారు. హౌసింగ్ బోర్డు అధికారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని, మున్సిపల్ చట్టాలు, మాస్టర్ ప్లాన్‌ను పరిగణలోకి తీసుకోకుండా ప్లాట్లను అమ్ముకుని సొమ్ముచేసుకోవడమే ధ్యేయంగా పనిచేయడం సిగ్గుచేటని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రధానం గా హైదరాబాద్ మాస్టార్ ప్లాన్ ప్రకారం కేపీహెచ్‌బీ కాలనీ 7వ ఫేజ్ నుంచి గోపాల్‌నగర్ వైపు 200అడుగుల నిర్ణయించిన రోడ్డుకు పక్కన ఉన్న 146గజాలు, 78(50)గజాల రెండు ప్లాట్లకు, 80పీట్ల రోడ్లను చూపుతూ అమ్మకానికి పెట్టడంవల్ల మోసం చేస్తున్నారని విమర్శించారు. ఈరెండు ప్లాట్లు కొనుగోలు చేసే వారు రేపటి రోజున ప్లాట్లు కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. అధికారులు మాత్రం రోడ్డులో ప్లాట్లు పోతే జీహెచ్‌ఎంసీ నష్టపరిహారం కింద టీడీఆర్ ఇస్తారని చెబుతున్నారని అలా చూసిన సరే ప్లాటు కొన్న ధరకు టీడీఆర్ ధరతో పోలిస్తే పావువంతు కూడా రాదన్నారు. ప్రజలను మోసం చేయడమే లక్ష్యంగా హౌసింగ్ బోర్డు భూములను వేలం వేయ్యడం పై ఆయన తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. నిజానికి వేలానికి పెట్టిన 24ప్లాట్లలో 12 మినహా ఏ ఒక్క ప్లాటు కూడా వాస్తు ప్రకారం చూసిన చివరకు ఇళ్ల నిర్మాణం కోసం జీహెచ్‌ఓఎంసీ అనుమతుల ప్రకారం చూసినా ఏకటి కూడా ఉపయోగపడదన్నారు. కూకట్‌పల్లి ప్రాంతంలోని ప్రజలు హౌసింగ్ బోర్డు భూములను కొనుగోలు చేసేముందు అన్ని రకాలుగా పరిశీలించి ముందుకు సాగాలని సూచించారు. ఒకసారి కొనుగోలు చేసిన తర్వాత హౌసింగ్‌బోర్డుకానీ, ఇతర అధికారులుకానీ బాధ్యత వహించరని గుర్తించాలన్నారు. నిజంగా నివాస యోగ్యమైన స్థలం ఉంటే కొనుగోలు చేయ్యవచ్చని, శుక్రవారం జరిగే వేలం ప్రక్రియలో పాల్గొనే ప్రజలు తప్పని సరిగా ముందస్తుగా అన్ని పరిశీలించుకుని కొనుగోలు చేయాలని తెలిపారు.

సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కు పంపిణీ

కేపీహెచ్‌బీ డివిజన్‌కు చెందిన సిహెచ్ సతీష్ ఆస్పత్రిలో చికిత్స పొంది ఆస్పత్రి బిల్లుల కోసం సీఎం సహాయనిధికి దరఖాస్తు చేసుకున్నాడు. దీంతో అతనికి మంజూరైన రూ.2లక్షలు కూకట్‌పల్లిలోని క్యాంపు కార్యాలయంలో గురువారం ఎమ్మెల్యే మాధరం కృష్ణారావు చేతుల మీదుగా అందజేశారు.